# Badminton Team Selected for South Zone Inter University Tournament

తేది:13.12.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం పురుషుల బ్యాడ్మింటన్ జట్టు 5 మంది క్రీడాకారులతో సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొననుంది. ఈ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ చెన్నై ఎస్ఆర్ఎస్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. బ్యాడ్మింటన్ పోటీల్లో వర్శిటీ తరపున ప్రతిభను కనబర్చి వర్శిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ స్పోర్ట్స్ బోర్డ్ అడ్వైజర్ అండ్ సెక్రటరీ ఆచార్య ఎస్.కరీముల్లా, స్పోర్ట్స్ ఇన్స్‌ట్రక్టర్ టి.నవీన్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

